## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL సంపుటి : 1 సంచిక : 188 సోమవారం 9 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : దాసరి మధుసూధన్ పేజీలు :4 వెల : 4/-




# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ బొమ్మ-బొరుసులే

## ఉన్న జిల్లాలను తొలగించేది లేదు

## కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేది లేదు

- పురపాలిక ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లాలో సీఎం పర్యటన
- బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామంటూ హామీ
- సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేయదు
- సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది
- విపక్షాలపై తీవ్ర విమర్శలు చేసిన సీఎం

భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లాను కాంగ్రెస్ రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న సీఎం రేవంత్‌రెడ్డి ఉన్న జిల్లాలను తొలగించేది లేదని, కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేది లేదని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. దీనిలో భాగంగా జిల్లాలోని గుణపురం మండలం చెల్పూర్ పరిధిలో బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన తనకు లేదని స్పష్టం చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేయాలంతే ప్రజలతో చర్చించే చేస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు, ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఈ విషయంపై కొందరికి విషం చిమ్మడమే పని అని విపక్షాలను విమర్శించారు. మెడికల్ బోర్డు విషయంలో విషం చిమ్మితే ఊరుకునేది లేదని ఉద్ఘాటించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేయదని వెల్లడించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్మికులకు - మిగతా3లో



# రోదసిలోనూ గూఢచర్యం

- భారత్‌కు ఇప్పుడు ఈ సత్తా కూడా ఉంది!
- అంతరిక్షంలో నిఘా సామర్థ్యం సాధించిన భారత్
- అహ్మదాబాద్‌కు చెందిన ప్రైవేట్ సంస్థ ఆజిస్టా అరుదైన ఘనత
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఫొటో తీసిన స్వదేశీ ఉపగ్రహం
- జాతీయ భద్రత, ఉపగ్రహాల రక్షణలో ఇది కీలక ముందడుగు
- భవిష్యత్తులో బాలిస్టిక్ క్షిపణుల ట్రాకింగ్ కూడా సాధ్యం



# మార్చి 31కల్లా నక్సలిజం అంతం

- స్పష్టం చేసిన హోంమంత్రి అమిత్ షా
- వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి
- కొన్నేళ్లుగా నక్సల్స్ కార్యకలాపాలు బలహీనంగా మారాయి
- ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వ అధికారులు, భద్రతా దళాలతో ఈ సమావేశం జరిగింది

# నకిలీ వైద్యులపై వేటు!

- డాక్టర్లంతా అక్కడ నమోదు చేయాల్సిందే
- శంకర్‌దాదా ఎంబీబీఎస్‌లకు ఇక క్రొకోడైల్ ఫెస్టివలే!
- రాష్ట్రంలో నకిలీ వైద్యుల ఆటకట్టించేందుకు సిద్ధమైన వైద్యశాఖ
- తప్పనిసరిగా టీఎంసీలో నమోదు చేయాల్సిందేనని ఆదేశం
- లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టీకరణ




హైదరాబాద్

జ్వరం, జలుబు, కాళ్ల నొప్పులు ఇలా అనారోగ్య సమస్య ఏదైనా ప్రజలు ముందుగా వెళ్లేది స్థానికంగా ఉన్న క్లినిక్‌లకే. తమ రోగాలను నయం చేస్తారనే ఓ నమ్మకంతో ప్రజలు వైద్యుడి వద్దకు చికిత్స కోసమని వెళ్లి, వాళ్లు అడిగినంత సమర్పించుకుంటుంటారు. అయితే అదే ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారింది. వైద్యం చేస్తున్నది నకిలీ డాక్టరా, నిజమైన వైద్యుడా అనేది ప్రజలు తెలుసుకోలేక పోతున్నారు. దీంతో వారి వద్దే వైద్య చికిత్స పొందాల్సి వస్తోంది. ఇలాంటి శంకర్‌దాదా ఎంబీబీఎస్‌ల ఆట కట్టించేందుకు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ సిద్ధమైంది. హైదరాబాద్ నగరంలోని అన్ని ప్రైవేటు ఆస్పత్రులు, నర్సింగ్ హోంలలో పని చేస్తున్న ప్రతి వైద్యుడు తప్పనిసరిగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ - మిగతా3లో

## మలేసియాలో త్వరలో యూపీఐ సేవలు..

# భారతీయులకు మేలు..

- మలేసియాలో రాబోయే యూపీఐ సేవలు వీపీఏ (వర్చువల్ పేమెంట్ అడ్రస్), లేదా క్యూఆర్ కోడ్, లేదా మొబైల్ నెంబర్ ద్వారా అందుబాటులోకి వస్తాయి
- బ్యాంక్ అకౌంట్లతో పని లేకుండా ఈ సేవల్ని వినియోగించుకోవచ్చు
- టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ద్వారా ఈ సేవలకు భద్రత ఉంటుంది



## బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత..

# కనుమరుగవుతున్న మహిళా నేతలు!

- దశాబ్దాల పాటు ఇద్దరు మహిళలు పాలించిన బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత
- రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య దారుణంగా పడిపోతున్న వైనం
- మతవాద శక్తుల నుంచి బెదిరింపులే ఇందుకు కారణమన్న వాదనలు
- షేక్ హసీనా ప్రవాసంలో ఉండగా, ఖలీదా జియా ఇటీవలే మరణం



## బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పేందుకు


# మూడు గంటలు పట్టిందా

- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదంపై కేటీఆర్
- మేమంతా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉండగా రేవంత్ రెడ్డి ఈ కుట్ర చేశారు
- ఓటుకు నోటు కేసు విచారణ న్యాయస్థానంలో తుది దశకు వచ్చింది
- చివరి దశలో ఆధారాలు మాయం చేయడానికి పన్నిన కుట్ర అని అనుమానం



హైదరాబాద్

ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు. ఆధారాలు నాశనం చేసి కేసు నుంచి బయటపడాలని రేవంత్ రెడ్డి స్వయంగా కుట్ర పన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఆధారాలు లేపేసిందని విమర్శించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో - మిగతా3లో



# క్లైమాక్స్‌కు పురపోరు

- వీధుల్లో హోరెత్తిస్తున్న నేతలు..
- మరి కొన్ని గంటల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడనుంది
- దీంతో అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి
- ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అటు అధికార కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు అమీతుమీ తేల్చుకుంటున్నాయి
- సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు..
- కేటీఆర్, హరీష్ రావు వ్యూహ ప్రతివ్యూహాలు..
- బీజేపి అగ్రనేతల దూకుడుతో వీధులన్నీ హోరెత్తుతున్నాయి

హైదరాబాద్

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు చేరుకుంది. సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ఎన్నికల ప్రచార హోరు ముగియనుంది. రెండు వారాలుగా ప్రధాన పార్టీల ప్రచారపర్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. సాయంత్రంతో ప్రచారానికి తెరపడుతుండటంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆఖరి ప్రయత్నాల్లో మునిగిపోయారు. ప్రచారానికి కొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో అన్ని పార్టీల అగ్రనేతలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. 5 నుంచి 6 మున్సిపాలిటీలను చుట్టేస్తూ సుడిగాలి ప్రచారంతో ఓటర్లను ఆకర్షించే - మిగతా3లో

# శ్రీవారి సేవకులకు ముఖ్యమైన సూచనలు.

**శ్రీవారి సేవ స్వచ్ఛంద సేవ. ఇది యాత్రికులకు సహాయం నిమిత్తం ఏర్పాటు చేయడమైనది.**

**తిరుపతి, ఫిబ్రవరి 08(రన్యూస్)** :ఎవ్వరికిగాని ధనరూపంగా, వస్తురూపంగా ఎటువంటి చెల్లింపులు చేయనవసరం లేదు. శ్రీవారి సేవ పూర్తిగా ఉచితం. శ్రీవారి సేవకు వచ్చుటకు ఆసక్తిగలవారు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చును. వివరములకు ద్వారా పొందవచ్చును. శ్రీవారి సేవకులుగా హిందువులను మాత్రమే అనుమతించబడును.శ్రీవారి సేవకుల వయస్సు ఖచ్చితంగా 18 సం॥ పైన మరియు 60 సం॥ లోపు ఉండవలెను. ప్రతి టీమ్‌లోనూ 10 మందికి తక్కువ కాకుండా 15 మందికి ఎక్కువ కాకుండా సభ్యులుండవలెను.శ్రీవారి సేవకు ఒక్కరే కూడా ఆన్‌లైన్‌లో వ్యక్తిగతంగా రిజిస్టర్ చేసుకొని సేవకు రావచ్చును. శ్రీవారి సేవకులకు చదువుట, వ్రాయుట తప్పక తెలిసి ఉండాలి. అట్టివారికే సేవలు కేటాయించబడును.శ్రీవారి సేవకులందరూ తప్పనిసరిగా తిరునామం, తిలకం, కుంకుమ లేక చందనం బొట్లు స్పష్టంగా కనిపించేట్లు ధరించాలి. శ్రీవారి సేవకుల ఆధార్ కార్డు నెంబర్లను సి.ఆర్.ఓ. వద్ద భక్తుల కొరకు ఏర్పాటు చేసిన లక్కీడిప్ / అంగప్రదక్షిణం / కరెంటు బుకింగ్ లోని ఆర్జిత సేవా టిక్కెట్స్‌తో అనుసంధానం చేసిన ఆఫీసువారు ఇచ్చిన స్కార్ఫులను, ఐ.డి. కార్డు కవరు, ట్యాగ్‌లను సేవల అనంతరం సేవా ఆఫీసు వారికి తిరిగి అప్పగించవలెను. ఇచ్చిన సేవను శ్రద్ధతో, క్రమశిక్షణతో, భక్తితో నిర్వహించుట. సేవాసదన్ నందు నమోదు చేసుకొన్న తరువాత తిరుమలలో టి.టి.డి. వారు ఇచ్చిన వసతి సముదాయంలో ఉంటూ మీకు ఇచ్చిన సేవలను పూర్తి సమయము వరకు నిర్వహింపవలెను. 7 రోజులు సేవా సమయం మధ్యలో తిరుమల వదిలి వెళ్ళకూడదు. మహిళా సేవకులు, పురుష సేవకులకు విడి విడిగా వసతి కల్పించబడినది. కాబట్టి మీకు ఇచ్చిన వసతి సముదాయంలోనే ఉండాలి.సేవాసదన్ నందు హాలు, బాత్రూములు, టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచవలెను.లడ్డూ కౌంటర్ల నందు సేవకులు లడ్డూ ప్రసాద ట్రేలలోని లడ్డూ పొడిని తినరాదు.అన్న ప్రసాద కేంద్రము నందు కూరగాయలను తరుగునప్పుడు సేవకులు వాటిని తినరాదు. శ్రీవారి ఆలయములలో సేవలు ఎలక్ట్రానిక్ డిప్ సిస్టమ్ ద్వారా ప్రతిరోజూ సాయంత్రం 6 గంవలకు కేటాయింపబడును. టీమ్ లీడర్ల సెల్‌ఫోన్లకు మెసేజ్ వచ్చును. ఆఫీస్ నోటీస్ బోర్డుల నందు లిస్ట్ అతికించబడును. ఇది 7 రోజులు సేవ చేయు శ్రీవారి సేవకులకు మాత్రమే. ప్రతిరోజూ సేవాసదన్ హాలు 1 వ అంతస్తు నందు సత్సంగము హాలులో భజన మరియు సత్సంగము జరుగు సమయములు: ఉవ 10.00 గంవ నుండి ఉవ 11.00 గంవల వరకు. సావ 4.30 గంవ నుండి సావ 5.30 గంవల వరకు. ఉదయం సేవలో ఉన్నవారు సాయంత్రం మరియు సాయంత్రం సేవలో ఉన్నవారు ఉదయం సత్సంగమునకు హాజరు కావలెను.ప్రతి యొక్క టీమ్‌లీడరు మరియు శ్రీవారి సేవకులు అందరూ తప్పనిసరిగా హాజరు కావలెను. సత్సంగము నందే అందరికీ హాజరు తీసుకొనబడును. సత్సంగమునకు హాజరు కాని సేవకులకు శ్రీవారి ఆలయములలో సేవలు ఇవ్వబడవు. సేవా



సమయము నందు సేవకులు 'గోవిందా' అని నామస్మరణ ప్రేమతో, భక్తితో చేయుచూ సేవలను నిరాడంబరముగా, పవిత్రముగా చేయవలయును. శ్రీవారి సేవకులు భక్తులతో వాదనలు చేయరాదు. (వాదన సాధనకు పనికిరాదు). టి.టి.డి. వారు అందించిన స్కార్ఫ్‌లను సేవకులు భగవంతుడు ప్రసాదించిన రక్షాకవచంగా మరియు భగవంతుని గుర్తింపుగా భావింపవలెను. స్కార్ఫ్‌లను సేవా సమయమునందు మాత్రమే ఉపయోగించవలెను. బయట ప్రదేశాలు, హోటళ్ళు, షాపింగ్ చేయునప్పుడు ఉపయోగించరాదు. స్కార్ఫ్ సేవా బాధ్యతకు గుర్తింపు అంతేకానీ మన అనుకూలము కొరకు కాదు. డ్రస్ కోడ్: పురుషులు తెలుపు రంగు వస్త్రాలు, స్త్రీలు మెరూన్ బార్డర్‌తో కూడిన ఆరెంజ్ కలర్ చీర మరియు వి-నెక్ కలిగిన మెరూన్ కలర్ రవిక ధరించవలెను. శ్రీవారి సేవకులు నిర్ణయించిన డ్యూటీ తేదీలు పూర్తి అయిన తరువాత మాత్రమే శ్రీవారి దర్శనం.

# రాజధాని రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన కమిషనర్ కె.కన్న బాబు ఐ.ఏ.ఎస్. అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ ఐ.ఏ.ఎస్. గారు

**అమరావతి, ఫిబ్రవరి 08(రన్ న్యూస్):** రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం 2026 ఫిబ్రవరి 7న రాయపూడిలోని ~రాజ=ణా ప్రధాన కార్యాలయం- గ్రౌండ్ ఫ్లోర్‌లో "గ్రీవెన్స్ డే" నిర్వహించారు. రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్‌మెంట్ & రిజిస్ట్రేషన్, భూమిలేని పేదలకు అందజేసే పింఛన్లు, వార్షిక కౌలు తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను "గ్రీవెన్స్ డే"లో కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. గారు, అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ ఐ.ఏ.ఎస్. గారికి అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని కమిషనర్ గారు అర్జీదారులకు హామీ ఇచ్చారు. సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేలో అర్జీదారులు తెలియజేసిన పలు ఫిర్యాదులకు..కమిషనర్, అడిషనల్ కమిషనర్ గారి ఆదేశాలమేరకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని కమిషనర్ గారు అధికారులకు సూచించారు. ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలోని ~రాజ=ణా ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తామన్నారు. అలాగే రైతుల సౌకర్యార్థం జ=ణా ప్రధాన కార్యాలయంలో ప్రతి రోజూ పనివేళలలో జ=ణా సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని..రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. గ్రీవెన్స్ డేలో 20 ఫిర్యాదులు వచ్చాయన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి: 1.అమరావతిలో భూమి వ్యవహారాలు = 12 2. సామాజిక సంక్షేమం= 3 3. ప్లానింగ్= 2 4. సామాజిక సంక్షేమం(ఇంజినీరింగ్)= 2 5. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్= 1 గ్రీవెన్స్ డేలో ~రాజ=ణ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఆర్.గోపాలకృష్ణా రెడ్డి, సామాజిక సంక్షేమ విభాగ గ్రూప్ డైరెక్టర్ వి. రాములు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(+=వీ) నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ & ల్యాండ్స్ విభాగ డైరెక్టర్(క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్(ఫ్రీూజ) బి. సురేష్ కుమార్, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ వి. డేవిడ్ రాజు, సర్వే విభాగ డిప్యూటీ డైరెక్టర్ జి.పాండురంగ రావు రామకృష్ణన్, విభాగ అడిషనల్ డైరెక్టర్ కుశ్వంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, జి. రవీందర్, బి. సాయి శ్రీనివాస నాయక్, పి.పద్మావతి, ఏ.జి. చిన్నికృష్ణ, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వనవాసీ విద్యార్థులకు వితరణ అందజేత



**చర్ల, ఫిబ్రవరి 8 (రన్ న్యూస్) :** వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు రైస్ పేట గ్రామానికి చెందిన పోలిన చిన్నారి కుమారుడు పోలిన రవీంద్ర - సాహిత్య కుమార్తె నివేదిక జన్మదినం సందర్భంగా విద్యార్థులకు భోజనంతో పాటు వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కెచ్ పెన్నులు, పండ్లను అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల చదువులకు సహకరిస్తున్న దాతల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల నుండి ఇక్కడికి వచ్చి క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తున్న వారికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు సైతం ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని విజ్ఞప్తి చేసారు. చిన్ననాటి నుండే ప్రణాళికాబద్ధంగా చదివి ప్రయోజకులు కావాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, కమిటీ సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, పాసికంటి శ్రీదేవి, వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం


**ప్రభుత్వ ఉచిత బస్సు పథకం అమలులో ఉన్నా ఆగని బస్సులు చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు విజ్ఞప్తి..**

**ఆర్టీసీ బస్సులు బస్ స్టాప్‌ల వద్ద ఆగకపోవడం వల్ల ముఖ్యంగా మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ పథకం పూర్తి స్థాయిలో అమలుకావడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**



**కరకగూడెం, పిబ్రవరి 8 (రన్ న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో బస్ ఎక్కేందుకు మహిళా ప్రయాణికులు బస్ స్టాప్‌ల వద్ద నిలబడి, చేతులు ఊపుతూ బస్సు ఆపాలని ప్రయత్నించినా, ఆర్టీసీ డ్రైవర్లు చూస్తూనే బస్సులను ఆపకుండా దూసుకెళ్తున్నారని ఆరోపిస్తున్నారు. బస్ స్టాప్‌లు ప్రధాన రహదారి నుంచి కొంత దూరంగా ఉండటం వల్ల, రోడ్డుకు దగ్గరగా వచ్చి నిలబడ్డా కూడా బస్సులు ఆగడం లేదని తెలిపారు. కొన్నిసార్లు బస్సులు పూర్తిగా ఖాళీగా వెళ్తున్నప్పటికీ, పాసింజర్లు స్పష్టంగా ఆపమని సంకేతం ఇచ్చినా డ్రైవర్లు పట్టించుకోకపోవడం బాధాకరమని మహిళలు పేర్కొన్నారు. దీని వల్ల పనులకు, ఆసుపత్రులకు, మార్కెట్లకు వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యార్థినులు, వృద్ధ మహిళలు ఎక్కువసేపు రోడ్డుపై వేచి ఉండాల్సి రావడం భద్రతాపరమైన ఆందోళనలకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు ఆగకపోవడంతో ఆటోలు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, ఉచిత బస్సు పథకం ఉన్నప్పటికీ అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని మహిళలు వాపోతున్నారు. ఇది ప్రభుత్వ ఉద్దేశ్యానికి విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితిపై సంబంధిత ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి, డ్రైవర్లపై పర్యవేక్షణ పెంచి, నిర్దేశిత బస్ స్టాప్‌ల వద్ద తప్పనిసరిగా బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని మహిళా ప్రయాణికులు కోరుతున్నారు. ఉచిత బస్సు పథకం ప్రయోజనం నిజంగా మహిళలకు అందేలా అధికారులు చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు....

## మాదిగ ఐక్యతకు నాంది నూతన మాదిగ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం



**రన్ న్యూస్ కామారెడ్డి జిల్ల ప్రతినిధి :** కామారెడ్డి జిల్ల జుక్కల్ మండలం రైతు వేదికలోమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జుక్కల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన మాదిగ సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు ఐ.వైల్‌వార్ మారుతి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా రూసేగం భూమయ్య మాట్లాడుతూ, "పోరాటాల నుంచి పాలన వరకు మాదిగల చరిత్రాత్మక అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది. మాదిగ ఐక్యతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది. గ్రామ స్వరాజ్య స్థాపనలో మాదిగ బిడ్డలు కీలక పాత్ర పోషించాలి. ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి ఆదర్శంగా నిలవాలి" అని పేర్కొన్నారు. మాదిగల హక్కుల సాధనలో ఎంఆర్‌పీఎస్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేష్, వెంకటేష్, తుకారం, పండరి, మండల ప్రధాన కార్యదర్శి సురేష్, మాజీ సర్పంచ్ రాజు, దేవదాస్, సాయి కరుణ, నాగనాథ్, సాయిలు, తుకారం, ఉపసర్పంచ్ విట్టల్, వివిధ గ్రామాల వార్డు సభ్యులు, ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం, చెల్పూర్ గ్రామంలో



**భూపాలపల్లి గణపురం రన్ న్యూస్** ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.....

## సర్పంచ్ కు వినతి పత్రం అందించిన విజయనగరం గ్రామస్తులు.



**బూర్గంపాడు ఫిబ్రవరి 8 రన్ న్యూస్ ప్రతినిధి.** ఈరోజు సారపాక గ్రామపంచాయతీ లోని విజయనగరం కాలనీలో గత 25 సంవత్సరాలు నుండి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న తండావాసుల సమస్యలను తెలుసుకోవడానికి సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ వారి ఇళ్ల దగ్గరికి వెళ్లే వాళ్ల సమస్యలను తెలుసుకొని సరైన రోడ్డు మార్గాన్ని డ్రైనేజ్ వ్యవస్థని వర్షపు నీళ్ళు ఇళ్ల లోపలికి వెళ్లకుండా సరైన డ్రైనేజ్ నిర్మిస్తానని అలాగే ఎవరికైనా ఎమర్జెన్సీ అయినప్పుడు అంబులెన్స్ కూడా వెళ్లలేని రోడ్డును ప్రక్షాళన చేసి నిర్మిస్తానని వారి సమస్యలను ఆ తండావాసులు సర్పంచ్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి , మండల నాయకులు లాలయ్య , యువజన నాయకులు రహీం ఖాన్ బాదం మణికంఠ శంకర్ నాయక్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పాస్టర్స్ క్రైస్తవుల ఆత్మీయ ఐక్యవేదిక.



**బూర్గంపాడు ఫిబ్రవరి 8 న్యూస్ ప్రతినిధి.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఆల్ పాస్టర్స్ ఆత్మీయ ఐక్యవేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బూర్గంపాడు మండల వ్యాప్తంగా ఉన్న సుమారు 100 మంది సేవకుల కుటుంబాలు ఈ కార్యక్రమానికి హాజరై స్తుతి స్తోత్ర గానములతో ప్రభువుని ఘనపరిచినారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రైస్తవ కుటుంబాల పట్ల సోదర భావం కలిగి ఉండాలని ఆ దేవుని వేడుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కి క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పాస్టర్ వివరించగా సానుకూలంగా స్పందించిన పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి క్రైస్తవ కుటుంబాలకు అండగా ఉంటానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రజాతి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పాస్టర్ జాన్ విల్సన్ తో పాటు అందరూ పాస్టర్లు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినిపించేలా వారి స్వరమెత్తినారు. వీరితోపాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు సంఘ బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపప్పూరు మండలం అశ్వర్థ నారాయణ స్వామి తిరునాళ్లలో పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారి ఆదేశాలతో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా సాంకేతికత వినియోగం... డ్రోన్లు ద్వారా ప్రత్యేక నిఘా**



**అనంతపురం, ఫిబ్రవరి 08(రన్ న్యూస్):** పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు గ్రామంలో వెలసిన అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయం వద్ద జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారి ఆదేశాల మేరకు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి గారి సూచనల మేరకు పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు. మాఘ మాసం పురస్కరించుకుని మూడవ ఆదివారం కావడంతో జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుండి భక్తులు అధికంగా తరలి వచ్చారు. భక్తుల తాకిడికి అనుగుణంగానే పోలీసులు చర్యలు తీసుకున్నారు. బ్యారికేడ్లతో కల్గిన క్యూలైన్లు నిర్వహించారు. తోపులాటలు లేకుండా సాఫీగా దర్శన భాగ్యం కలిగేలా విధులు నిర్వర్తించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన పోలీసు సిబ్బంది బందోబస్తు విధులు చేపట్టారు. అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయం, పరిసరాలలో డ్రోన్లు ఎగురవేసి నిఘా వేసి భక్తులకు భద్రత కల్పించారు. అంతేకాకుండా... దొంగతనాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగా క్రైం బృందాలచే గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

## బీఎస్పీ తోనేరాజ్యాధికారం



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** వర్ధన్నపేట మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్ ఎన్నికల భాగంగా బీఎస్పీ పార్టీ అభ్యర్థి బానోతు నరేష్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఇన్చార్జులు జన్ను అనిల్ కుమార్ వస్కుల ప్రవీణ్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు మరియు వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు పోలెపాక శ్రీధర్ నియోజకవర్గ నాయకులతో కలిసి డిసి తండా 6 వార్డు లో గడప గడపకు డోర్ స్టిక్కర్ పాంప్లెట్ ద్వారా ప్రచారం జోరుగా చేశారు బీఎస్పీ అభ్యర్థి బానోతు నరేష్ మాట్లాడుతూ ఈ దేశంలో బహుజనుల హక్కుల కోసం కొట్లాడి పోరాడే పార్టీ ఉంది అంటే అది ఒక్క బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే బహుజనులందరూ ఏకమై ఏనుగు గుర్తుకు ఓటేసి మన బతుకులు మార్చుకుందాం అని వ్యాఖ్యానించారు

# ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటిస్తూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అత్యంత పారదర్శకంగా,





**సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అన్నారు.**

**-వరంగల్ జిల్లా వర్ధన్నపేట రన్ న్యూస్** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద వర్ధన్నపేట రైతు వేదికలో కౌంటింగ్ సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్ల కు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ ప్రతి అంశంపైన సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానం, లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలైన ఓట్ల లెక్కింపు ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్లు వారిగా ఫలితాలు వెల్లడిలో కౌంటింగ్ సూపర్వైజర్స్ తిసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజెంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని తెలిపారు. సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించి ఫిబ్రవరి 13వ తారీకు ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని అన్నారు.కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు అందిన వారికే ఆర్వోలు ఏజెంట్లుగా గుర్తింపు కార్డులు జారిచేయాలన్నారు. కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటు లెక్కింపులో ఖచ్చితత్వం పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

# జర్నలిస్టుల అన్ని ప్రభుత్వ కమిటీల్లో "జాప్"కి స్థానం కల్పించేందుకు కృషి





**ఏపీ బీజేపీ రాష్ట్ర నేత జయప్రకాష్**

**విజయవాడ, ఫిబ్రవరి 8(రన్ న్యూస్):** జర్నలిస్టులకు సంబంధించిన అన్ని ప్రభుత్వ కమిటీల్లో "జాప్"కి స్థానం కల్పించేలా సంబంధిత ప్రజాప్రతినిధులతో, అధికారులతో మాట్లాడి స్థానం కల్పించేలా చూస్తాను అని ఆంధ్ర ప్రదేశ్ బీజేపీ రాష్ట్ర నేత జయప్రకాష్ అన్నారు. ఆదివారం విజయవాడలోని శ్రీపాద హోటల్ లో జరిగిన జర్నలిస్టు అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్)రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నేత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... సమాజంలో ఫోర్త్ స్టేటస్ గా వున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్రంలో వెలిసిన " జాప్"మరింత అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం అన్నారు. బీజేపీ ఏర్పడినప్పుడు చాలా చిన్నది అని, ఇప్పుడు దేశంలోనే అధికారంలో ఉందన్నారు. ప్రజా సంక్షేమం మంచిని చేయాలనుకునే వారు ఎప్పుడు ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. జర్నలిస్టులు సమాజ శ్రేయస్సుకోసం వారి జీవితాలు పణంగా పెడ్తున్నారని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్, జాప్ పౌండ ర్ ఉప్పల లక్ష్మణ్ సారథ్యంలో జాప్ యూనియన్ మరింత అభివృద్ధి దిశగా పయనించాలని కోరుకుంటున్న అన్నారు. అనంతరం ఎన్ యు జే(ఇండియా)సెక్రెటరీ జనరల్ రవి మీనాక్షి సుందరం మాట్లాడుతూ... ఏప్రిల్ నెలలో ఎన్ యు జే (ఐ) సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జాప్ అక్రిడిటేషన్ అభియాన్స్ లో పెట్టడం పై ఏపీ. ప్రభుత్వానికి ఉత్తరం రాయడం జరిగిశీదన్నారు. జాప్ ఫౌండర్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ.... ఏప్రిల్ నెల 4, 5తేదీలో ఎన్ యు జే (ఐ) సర్వ సభ్య సమావేశం, జాప్ సర్వ సభ్య సమావేశం నిర్వహించి ఎన్నికలు జరిపేందుకు చూస్తున్నట్లు వెల్లడించారు. అక్రిడిటేషన్ ల సమస్యలపై మంత్రి లోకేష్ ని కలిసి సమస్య పరిష్కరించేలా ప్రయత్నం చేస్తామన్నారు. ఎన్ యు జే (ఐ) ఉపాధ్యక్షులు ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో "జాప్ " అభివృద్ధి కోసం సమిష్టి కృషి చేస్తూ... సభ్యత్వం పెంచేలా ప్రతీ సభ్యుడు ప్రయత్నం చేయాలన్నారు. అర్హత వున్న ప్రతీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ లు వస్తాయి అన్నారు. అర్హతలున్నప్పటికి రాని పక్షంలో జాప్ ప్రతినిధులు, లేదా ఎన్ యు జే (ఐ) ప్రతినిధుల దృష్టికి తేవాలన్నారు. సమావేశంలో సీ.రాంచంద్ర రెడ్డిని వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ కార్యక్రమంలో జాప్ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి, టీజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాసీం, ప్రధాన కార్యదర్శి గౌరీ, కోశాధికారి ఖలీల్ అహమద్, జాప్ ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

# నేటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

**జిల్లా ప్రజలు గమనించాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

అనంతపురం, ఫిబ్రవరి 08(రన్ న్యూస్) :- ఈనెల 09వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో నిర్వహించే మంత్రులు, సెక్రటరీలు, హెచ్ఓడిల కాన్ఫరెన్స్ కారణంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. - పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని, ఎవరు అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రాకూడదని తెలిపారు. కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్ రద్దు చేయడం జరిగిందని తెలిపారు. లిసోమవారం ఉదయం 10:30 గంటల నుంచి రోజంతా విజయవాడలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో మంత్రులు, సెక్రెటరీల కాన్ఫరెన్స్ జరుగుతుందని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, హెచ్ఓడిలు అందరూ కలెక్టరేట్లో హాజరవుతారని, డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో డిఎల్డిఓ, డిఎల్పిఓ, ఇతర డివిజన్ స్థాయి అధికారులు ఆర్డీవో కార్యాలయం నుంచి హాజరు కావాలన్నారు. అదేవిధంగా మండలస్థాయి, మున్సిపాలిటీలలో సంబంధిత తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అందరు మండల స్థాయి అధికారులు ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో ఏదో ఒకచోట అందరూ హాజరు కావాలని తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులలో కూడా సంబంధిత సచివాలయ సిబ్బంది ఫిజికల్ గా సంబంధిత సచివాలయంలోనే ఈ




కాన్ఫరెన్స్ లో పాల్గొనాలన్నారు. అందరు అధికారులు కూడా ఖచ్చితంగా వర్చువల్ విధానంలో ఈ కాన్ఫరెన్స్ లో హాజరు కావాలని పేర్కొన్నారు

# పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ

**మంగపేట ఫిబ్రవరి 8 ( రన్ న్యూస్)** ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జి బిస సాంబయ్య తండ్రి గారైన అయిల్లా ఆశాలు మృతి చెందగా వారి మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటాము వారి ఆపదలో అండగా ఉంటాము అని ఓదార్చిన మంగపేట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ వీరి వెంట కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసు జిల్లా బిఆర్టియు అధ్యక్షులు కుర్బాన్ ఆలీ పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు పార్టీ ముఖ్య కార్యకర్తలు చల్లగురుగుల తిరుపతి సత్యనారాయణ చీకటి సుధాకర్ యలమర్తి శ్రీనివాస్ గేదెల రాజయ్య గుడిసేవ నాగేశ్వరరావు పంజాల సత్యనారాయణ పగడాల వెంకటరెడ్డి గోమాత చందర్రావు గద్దెల రఘు డీజే రాజేష్ మెరుగు లక్ష్మణ్ రాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మొదటి రాంబాబు బాబు లక్ష్మీనరసయ్య రమేష్ మంగపేట మండల సోషల్ మీడియా ఇన్చార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు



## నూతన వస్త్ర,ఫల పుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు



**హనుమకొండ రన్ న్యూస్** మిత్రుల ఆనందాలను దుఃఖాలను పంచుకునే వేదికే "బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్".పులి దేవేందర్ ముదిరాజ్ హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు బబ్బూరి శైలజ బి శ్రీధర్ ల కూతురు కార్తీక కు నూతన వస్త్ర,ఫల పుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ & నీరటి రాజు లతో పాటు ఫౌండేషన్ సభ్యులు హాజరై కార్తిక ను ఆశీర్వదించి, చిత్రపటాన్ని బహుకరించారు.అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యుల ఆనందాలను,కష్టాలను పంచుకునే వేదికగా ఉంటుందని ఈ సందర్భంగా మిత్రులతో కలిసి యోగ క్షేమాలని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నీరటి రాజు,పూజారి రాజు,శివ, శ్రీను,శ్రీకాంత్,గణేష్,శంకర్,సాంబ శివుడు లు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటే పునాది ... శత శాతం ఓటింగ్ కోసం కృషి చేద్దాం....

**వలస సుభాష్ చంద్రబోస్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ**



**కరీంనగర్ రన్ న్యూస్** కరీంనగర్ జిల్లా కేంద్రంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేస్తూ ప్రజాస్వామ్యానికి ఓటే పునాదని ఆయన అన్నారు ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు శత శాతం ఓటింగ్ కోసం అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు ఇలాంటి ప్రలోభాలకు లోను కావద్దని పౌరులకు పిలుపునిచ్చారు ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు మా సంకల్ప సంస్థ ద్వారా లోకసభ శాసనసభ ఎన్నికల్లో కరీంనగర్ జిల్లాలో యువతకు ప్రజలకు మహిళా సంఘాలకు ఓటర్ చైతన్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్టు ఆయన గుర్తు చేశారు

## టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు చిలకమర్రి రాజేందర్ మనవరాలను ఆశీర్వదించిన కుడుముల లక్ష్మీనారాయణ



**మంగపేట ఫిబ్రవరి 8 ( రన్ న్యూస్)** ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ తొలి మలిదశ ఉద్యమకారుడు, జిల్లా సీనియర్ నాయకులు,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్, చిలకమర్రి రాజేందర్ ముద్దుల మనవరాలు అయినా, చి "దివిత శ్రీ , ఈరోజు వారి స్వగృహంలో, జరిగిన మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారి,"దివితశ్రీ కీ ఆశీస్సులు ఆదంజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మంగపేట కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి,పార్టీ నాయకులు వస్త్రం నాయక్, యదేళ్ల రాజయ్య,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు చిలకమర్రి రాజేందర్ మనవరాలను ఆశీర్వదించిన కుడుముల లక్ష్మీనారాయణ



**మంగపేట ఫిబ్రవరి 8 ( రన్ న్యూస్)** ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ తొలి మలిదశ ఉద్యమకారుడు, జిల్లా సీనియర్ నాయకులు,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్, చిలకమర్రి రాజేందర్ ముద్దుల మనవరాలు అయినా, చి "దివిత శ్రీ , ఈరోజు వారి స్వగృహంలో, జరిగిన మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారి,"దివితశ్రీ కీ ఆశీస్సులు ఆదంజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మంగపేట కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి,పార్టీ నాయకులు వస్త్రం నాయక్, యదేళ్ల రాజయ్య,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# ఎల్లకాలం ఎదురుచూపులేనా ?? శాశ్వత పరిష్కారం వైపు అడుగులు పడేది ఎప్పుడు ??

**నంద్యాల, ఫిబ్రవరి 08(రన్ న్యూస్):** కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు పంటకి నీళ్ల వస్తాయో లేదో అని ఎదురు చూపులు తప్పడంలేదు.! కర్నూల్ జిల్లాలోని సుంకేసుల బ్యారేజి నుండి మొదలయ్యే కేసీకెనాల్ దాదాపు 306.5 ెఎ దూరం ప్రయాణించి కడప జిల్లా దగ్గర ముగుస్తుంది. కర్నూల్ జిల్లాలో 1,84,272 ఎకరాలు మరియూ కడప జిల్లాలో 92,000 ఎకరాలు ఆయుకట్టు వుంది. అసలు సమస్య ఏంటంటే, కేసీ కెనాల్ కు నీళ్లు అందించే సుంకేసుల నిల్వ సామర్థ్యం కేవలం 1.2టీఎంసీ మాత్రమే. అంటే మొత్తం నిల్వ మూడు రోజులకి సరిపోయే నీళ్ళే.వర్షాకాలం మొదలయ్యే ఆగష్టు నెల నుండి అక్టోబర్ నెల వరకు చెప్పుకొదగ్గ వరద ప్రవాహం తుంగభద్ర నది నుండి ఉంటుంది. ఒక్కోసారి నవంబర్ వరకు ఉంటుంది. ఇది మొదటి మొదటి పంటకు సరిపోతుంది.వరద ప్రవాహం ఆగిపోయాక ఆయకట్టు రైతులు పరిస్థితి ఎంటి మరీ ?? ఇదంతా నాణానికి ఒక వైపు. రెండో వైపు చూద్దాం ఇప్పుడు. కేసీ కెనాల్ కు హొస్పెట్ డ్యామ్ నుండి 10 టీఎంసీ నికర జలాల కేటాయింపు ఉంది .అయితే అప్పటి అనంతపురం జిల్లాలోని తీవ్ర కరువు పరిస్థితి దృష్ట్యా కేసీ కెనాల్ సంబందించిన 10 టీఎంసీ కేటాయింపును అనంతపూర్ ూజ కి ఇచ్చారు. ప్రత్యామ్నాయంగా అప్పటి పాలకులు కేసి కెనాల్ కి కృష్ణా నీళ్ళు ఇవ్వాలని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నిర్మించారు. ఇదే క్రమంలో బనకచెర్ల నుండి ఎస్కేప్ ఛానల్ ద్వారా కుందూ నదికి నీళ్ళు వదిలి, చరాజోలి ఆనకట్ట నుండి కడప జిల్లాలోని 92000 ఎకరాలకు నీళ్ళు అందించాలని ప్రణాళిక తయారు చేసారు. నేటికీ జరుగుతోంది అదే.కానీ రోజురోజుకీ శ్రీశైలం జలాశయం యొక్క నీటిమట్టం పడిపోతోంది. జనవరి నుండి కృష్ణా నీళ్ళు కేసీ కెనాల్ కు అందించే అవకాశం కనిపించడం లేదు. ముచ్చుమర్రి పథకం ద్వారా చిట చివరి వరకు నీళు ్ళ ఇవ్వడం కష్టమయ్యే పని.కొన్నిసార్లు చవెలుగోడు ప్రాజెక్ట్ నుండి కుందూ నదికి నీళ్ళు వదలి అక్కడి నుండి రాజోలి ఆనకట్ట ద్వారా కడప జిల్లాలో కేసి ఆయకట్టుకు నీళ్ళు ఇస్తున్నారు. ఇలా ప్రతిసారి ఎక్కడ నుండి నీళ్ళు ఇస్తారనేది తెలియక, ఎదురుచూడడం కేసీ ఆయకట్టు రైతాగానికి




తప్పడంలేదు. పరిష్కారం :- తుంగభద్ర నది మీద చగుండ్రేవుల ప్రాజెక్ట్ 20టీఎంసీ సామర్థ్యంతో నిర్మాణం చేపట్టాలి. అలాగే కుందూ నది మీద జోలాడరాసి & రాజోలి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలి. ఈ మూడు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే, కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టాలని ఆశిస్తున్నాము ...

## కేవలం రూ.10లకే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ.. కార్పొరేట్ వైద్యానికి దీటుగా.. పేదవాడి పెద్దాసుపత్రి..




ప్రస్తుత రోజులలో వైద్యం అనేది పేదవాడికి అందని ద్రాక్షగా మారుతోంది. ఏవైనా పెద్ద జబ్బులు వస్తే దేవుడిపై భారం వేయాల్సిన పరిస్థితి. ఇలాంటి పరిస్థితులలో ఆపరేషన్లు కూడా కేవలం రూ.10లకే చేస్తూ.. ఖరీదైన చికిత్సను తక్కువ ధరలకే అందిస్తోంది ఓ ఆస్పత్రి. అదే మంగళగిరి ఎయిమ్స్. రూ.10ల ఓపీ టికెట్‌కే వైద్య సేవలు అందిస్తూ పేదవాడి పెద్దాసుపత్రిగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి గురించి, అందులో సేవల గురించి ఓ నెటిజన్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ మధ్యకాలంలో వైద్యం మరీ ఖరీదైపోయింది. పేదవాడికి అందుబాటులో లేని పరిస్థితి. ఏదైనా జబ్బు పడి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే.. ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి. అలా కాదని ప్రభుత్వ ఆస్పత్రులవైపు వెళ్దామంటే సిబ్బంది నిర్లక్ష్యం. అరకొర వసతులే గుర్తుకు వస్తాయి. దీంతో మధ్య తరగతి జీవి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నాడు.. జేబుకు చిల్లుకు పెట్టుకుంటున్నాడు. ఇలాంటి పరిస్థితులలో కేవలం రూ.10 లకే కార్పొరేట్ వైద్యం అందుతుందంటే నమ్మగలరా.. కేవలం పది రూపాయలకే ఆ ఆస్పత్రిలో ఆపరేషన్లు కూడా చేస్తారంటే నమ్మగలరా.. అదే మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి.అతి తక్కువ ధరకే ఆరోగ్యాన్ని అందిస్తూ పేదలపాలిట పెద్దాసుపత్రిగా పేరొందింది. కేవలం రూ.10 ఓపీతో వైద్య సేవలు అందిస్తోంది. ఈ ఎయిమ్స్ ఆస్పత్రిని.. 2014లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి కి తీసుకువచ్చారు. మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి..960 పడకల సామర్థ్యంతో సేవలు అందిస్తోంది. ఈ ఆస్పత్రిలో 26 స్పెషాలిటీ, 13 సూపర్ స్పెషాలిటీ విభాగాలు ఉన్నాయి. మరోవైపు మంగళగిరి ఎయిమ్స్ సేవల గురించి ఓ నెటిజన్ పెట్టిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఆస్పత్రిలో తాను చూసిన రెండు ఘటనలు వివరిస్తూ ఆ నెటిజన్ ట్వీట్ చేశారు.పదిహేను రోజుల క్రితం తన స్నేహితుడికి అనుకోకుండా ఒక చేతికి పక్షవాతం వచ్చిందని.. పరీక్షల్లో బ్రెయిన్ ట్యూమర్ అని తేలిందని ట్వీట్‌లో రాసుకొచ్చారు. దీంతో ఆరోగ్యశ్రీలో చేర్చేందుకు చూస్తే కుదరదన్నారని.. చేతిలో డబ్బులు లేవు. ఆపరేషన్ అత్యవసరమైందని పేర్కొన్నారు. దిక్కుతోచని స్థితిలో మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి వెళ్లామని.. అక్కడ ఐదు రోజుల క్రితం సర్జరీ జరిగిందన్నారు. సర్జరీ తర్వాత రావాల్సిన చిన్న చిన్న సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఏమీ లేవని.. పడిపోయిన చేయి కూడా ఇప్పుడు పూర్తిగా పనిచేస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. ఆస్పత్రి నుంచి తన డిశ్చార్జి కూడా అయ్యారని.. ఆస్పత్రి ఖర్చు కేవలం రూ.10లు మాత్రమే అయ్యిందని.. అది కూడా ఓపీ టికెట్ కోసమంటూ ట్వీట్ చేశారు.అలాగే ఆరు నెలల క్రితం తన బావకు కిడ్నీలు పాడైపోయి, ఇక బ్రతకరు అనుకున్న సమయంలో ఎయిమ్స్ పాడవటంతో తన సోదరి కిడ్నీ దానం చేసిందని.. మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యులువిజయవంతంగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేశారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆయన ఆరోగ్యంగా ఉన్నారని.. దీనికి కూడా కేవలం పది రూపాయలు ఓపీ టికెట్ మాత్రమే ఖర్చు అయ్యిందని రాసుకొచ్చారు. మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యులు రోగులతో చాలా ఫ్రెండ్లీగా ఉంటారని.. జబ్బు గురించి, చికిత్స గురించి వివరంగా, ఓపికగా వివరిస్తారని పేర్కొన్నారు. కేవలం 10లతో విలువైన వైద్యం పొందవచ్చుని.. అయితే ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యే వరకూ ఓపికగా ఉండాలని తెలిపారు. ఒక్కసారి అడ్మిట్ అయితే, డిశ్చార్జ్ అయ్యేదాకా ఏ పనీ ఉండదని.. మందులు, భోజనం అన్నీ వాళ్ళే చూసుకుంటారన్నారు. చిన్న చిన్న జబ్బులకు కాకపోయినా.. సర్జరీల వంటి పెద్ద ఆపరేషన్లకు, చేతిలో డబ్బులు లేని వారికి, ఇన్సూరెన్స్ సౌకర్యం లేని వారికి మంగళగిరి ఎయిమ్స్ ఒక దేవాలయం లాంటిదని.. మొదట్లో ఉండే చిన్న చిన్న ఇబ్బందులకు భయపడకుండా.. ఓపికగా ప్రయత్నిస్తే మంచి వైద్యం అందుతుందంటూ నెటిజన్ ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# ప్రజలే బుద్ధి తెచ్చుకోవాలా..?

**కేటీఆర్ అహంకారం తగ్గించుకో**

**మాయ మాటలు మీరు చెప్పారనే ప్రజలు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టింర్రు**

**అభివృద్ధి గురించి ఒక్క మాట చెప్పలేని కేటీఆర్ లైట్లు పెట్టామనడం సిగ్గు చేటు**



**వర్ధన్నపేట రన్ న్యూస్** మునిసిపల్ మంత్రిగా ఉండి వర్ధన్నపేటకు ఎన్ని నిధులు మంజూరు చేశావ్ తండాలపై ప్రేమ ఒలకబోస్తున్న మీరు ఆనాడు వద్దంటున్నా ఎందుకు కలిపారు ఆసుపత్రి పై అడ్డగోలు మాటలు మాట్లాడుతున్న కేసిఆర్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..? అభివృద్ధి చేసింది.. చేసేది .. చేయబోయేది ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం వర్ధన్నపేట: మాయ మాటలు చెప్పి బూటకపు హామీలిచ్చి ప్రజల నడ్డి విరిచి పదేళ్లు ప్రజలకు పంగనామాలు పెట్టిన బీ.ఆర్.ఎస్ ను సాధారణ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టి ఇంటికి సాగనంపినా బీ.ఆర్.ఎస్ నాయకత్వంలో, నాయకుల్లో ఏ మాత్రం ఆహంకారం తగ్గకుండా మాట్లాడుతున్నారని నియోజకవర్గ సోషల్ మీడియా కవ్విసర్ వర్ధన్నపేట యంవజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. ఆదివారం బీ.ఆర్.ఎస్ పార్టీ మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన -వర్దన్నపేట మునిసిపాలిటీ సెంటర్లో ఏర్పాటు చేసి పబ్లిక్ మీటింగ్లో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై యాకాంతం తీవ్రంగా స్పందించారు. ఈ సంధర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా యాకాంతం మాట్లాడుతూ 10 ఏండ్లలో అంతులేని అభివృద్ధి చేశామని తప్పుడు మాటలు మాట్లాడుతున్న కేటీఆర్ మునిసిపాలిటీ పరిధిలో బీద ప్రజలకు ఒక్క ఇళ్లైనా కట్టిచ్చావా..? ఎందుకు చెప్పలేక పోయావని అన్నారు. అధికారంలో వచ్చిన రెండేళ్ల కాలంలోనే రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో బీద ప్రజలకు స్థానికంగా ఉన్న వర్ధన్నపేట ప్రజలకు పార్టీలకతీతంగా బీద ప్రజలను అర్హులుగా గుర్తించి ఇళ్లు మంజురు చేసి నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లో ఆటోమెటిక్ ట్రాకింగ్

**విజయవాడ :** ఏపీలో వాహనదారులకు బిగ్ అలర్ట్.. డ్రైవింగ్ లైసెన్సులు పొందటం ఇకపై అంత సులభం కాకపోవచ్చు. ఎందుకంటే ఏపీలో కొత్తగా నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ విధానంలో డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అంత వీజీ కాదు. ఈ ట్రాకుల ఏర్పాటు కోసం ఏపీ ప్రభుత్వం మారుతి సుజుకీ ఇండియా మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఏపీలో నాలుగుచోట్ల మారుతీ సుజుకీ ఇండియా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ఏర్పాటు చేయనుంది.ఆంధ్రప్రదేశ్‌లో వాహనదారులకు ముఖ్య గమనిక. ఏపీలో ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు అందుబాటులోకి రానున్నాయి. మారుతీ సుజుకి ఇండియా.. ఏపీ ప్రభుత్వం కలిసి ఏపీలో నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ఏర్పాటు చేయనున్నారు. ఏలూరు, ఒంగోలు, విజయనగరం, అనకాపల్లి జిల్లాలలోని ఆర్టీవో కార్యాలయాల వద్ద ఈ ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేయనున్నారు. మారుతి సుజుకీ ఇండియా ఈ ట్రాకులను మూడేళ్లపాటు నిర్వహించనుంది. డ్రైవింగ్ మీద మంచి పట్టు వారే డ్రైవింగ్ లైసెన్సులు పొందేలా.. ఈ విధానం తీసుకువస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యా?ప్తంగా రహదారి భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టు ట్రాకులు ఏర్పాటు, నిర్వహణ కోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మారుతి సుజుకీ ఇండియా శుక్రవారం ప్రకటించింది. ఏలూరు, విజయనగరం, ఒంగోలు, అనకాపల్లిలోని రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసుల వద్ద వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులను అందుబాటులోకి తెచ్చిన నాటి నుంచి మూడేళ్ల పాటు.. ఈ ట్రాకులకు కావాల్సిన ఆటోమేషన్, నిర్వహణ చూసేలాఏపీ ప్రభుత్వం మారుతి సుజుకీ ఇండియా మధ్య ఒప్పందం కుదిరింది. మరోవైపు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులలో మానవ ప్రమేయం ఉండదు. నైపుణ్యం కలిగిన వ్యక్తులే డ్రైవింగ్ లైసెన్సులు పొందేలా ఈ విధానం అమల్లోకి తెస్తున్నారు.మరోవైపు ఈ నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ద్వారా లైట్ మోటార్ వెహికల్స్, టూవీలర్లకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయనున్నారు. మరోవైపు ఒంగోలులో ఏర్పాటు చేసే ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ వద్ద హెవీ మోటార్ వాహనాలకు కూడా లైసెన్సులు జారీ చేయనున్నారు. మరోవైపు విశాఖపట్నంలో ఇప్పటికే ఇలాంటి ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ అందుబాటులోకి వచ్చింది. గంభీరమ్ వద్ద ఇలాంటి ట్రాక్ ఏర్పాటు చేశారు.ఈ విధానంలో సెన్సార్ల ద్వారా ఎలక్ట్రానిక్ విధానంలో డ్రైవింగ్ మీద పర్యవేక్షణ ఉంటుంది. ట్రాక్ మొత్తం సెన్సార్లు ఏర్పాటు చేస్తారు. ఈ సెన్సార్లు వాహనం ప్రతి కదలికను పసిగడుతూ ఉంటాయి. ఏ మాత్రం తడబడినా పసిగట్టేస్తున్నాయి. దీంతో ఏ చిన్న తప్పు చేసినా డ్రైవింగ్ టెస్ట్ ఫెయిల్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో డ్రైవింగ్ బాగా నేర్చుకున్నవారికే లైసెన్సులు వచ్చే అవకాశాలు ఉంటాయి.

## అనంత, శ్రీ సత్యసాయి జిల్లాలకు మహర్దశ

**అనంతపురం :** ఇటీవల కేంద్రం రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్లలో ఏపీకి కూడా స్థానం దక్కింది. ఈ క్రమంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో కూడా ఖరీదైన ఖనిజాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ జరుగుతోంది. ప్రస్తుతం అక్కడ సర్వేతో పాటుగా పరిశోధనలు చేపట్టారు. అలాగే కడప జిల్లాలో కూడా ఖనిజాలు ఉన్నాయి.రాయలసీమను రతనాల సీమగా పిలుస్తారు.. అంతటి పేరు పొందిన ప్రాంతంలో ఇప్పటికి వజ్రాల వేట జరుగుతోంది. వర్షాకాలంలో పొలాల్లో వజ్రాలు బయటపడుతుంటాయి. అయితే రాయలసీమలో రత్నాల కంటే ఖరీదైన ఖనిజ సంపద ఉందని తెలుస్తోంది. కేంద్రం ఇటీవల ప్రకటించిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లో ఉమ్మడి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు స్థానం దక్కింది. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ చేయనున్నట్లు తెలుస్తోంది.అనంతపురం జిల్లాలో 2023లో హైదరాబాద్‌కు చెందిన నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పరిశోధనలు చేసింది. పలు ప్రాంతాల్లో కొన్ని ఖనిజాలు (నియోబియం, నియోడైమియం, సిరియం, లాంథనం, ప్రాసోడైమియం,స్కాండియం, జిర్కోనియం, లిథియం) ఉన్నట్లు గుర్తించారట. ఈ ఖనిజాలను ఎయిర్‌క్రాఫ్ట్స్, స్మార్ట్‌ఫోన్లు, విండ్ టర్బైన్స్, కంప్యూటర్లు వంటి వాటిలో కూడా ఉపయోగిస్తారని చెబుతున్నారు. లిథియం చాలా అరుదగా దొరికే నిక్షేపాలలో ఒకటి.. తాడిమర్రి, తురకవారిపల్లి, దాడితోట ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారట. అనంతపురం జిల్లాతోపాటుగా కడప జిల్లాలో (పార్నపల్లె, లోపటనూతల) కూడా పరిశోధనలు చేయగా.. అక్కడ కూడా లిథియంను గుర్తించారట.ఈ లిథియంను ఎక్కువగా బ్యాటరీలలో వినియోగిస్తారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాలతో పాటుగా డిజిటల్ కెమెరాలు, మొబైల్స్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ మేరకు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఈ ఖనిజాల కోసం చేస్తున్నారు. ఏఎండీ, జీఎస్ఐ, ఎన్‌జీఆర్ఐ క్షేత్రస్థాయిలో పరిశోధనలతో పాటుగా హెలికాప్టర్ సర్వే కూడా చేపట్టారు.కేంద్రం ఇటీవల రేర్ ఎర్త్ కారిడార్లకు సహకారం అందిస్తామని తెలిపింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా తమిళనాడు, ఒడిశా, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. సముద్ర తీరంలో బీచ్‌శాండ్ ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా అరుదైన ఖనిజాలు ఉన్నట్లు తేలింది. గతంలో విశాఖపట్నంతో పాటుగా తూర్పుగోదావరి జిల్లాల్లో పరిధిలో బాక్సైట్ నిల్వలు గుర్తించిన సంగతి తెలిసిందే. చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో బంగారం ఖనిజాన్ని గుర్తించిన సంగతి తెలిసిందే. వాటితో పాటుగా పైన తెలిపిన ఖనిజాలను కూడా గుర్తించారు. వీటి తవ్వకాలకు ముందుకొచ్చేవారికి కేంద్రం నుంచి ప్రోత్సాహం అందిస్తారు.

## మార్కాపురం జిల్లా అపుస్మా తొలి ప్రధాన కార్యదర్శిగా పేర్ల. సుధీర్ కుమార్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక




**మార్కాపురం, ఫిబ్రవరి 08(రన్ న్యూస్):** మార్కాపురం జిల్లా కేంద్రం నందు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అపుస్మా) నూతన జిల్లా కమిటీ ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా రాచర్ల మండల కేంద్రంలో ఉన్న స్పందన హై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల. సుధీర్ కుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు కె.తులసి విష్ణు ప్రసాద్ మరియు జోనల్ అధ్యక్షులు ఎ.వి.సుబ్బారావు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అపుస్మా సంస్థ బలోపేతానికి, సభ్యుల ఐక్యతకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం మరియు మార్కాపురం నియోజకవర్గాలలోని 60 మందికి పైగా కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



**కర్నూల్, ఫిబ్రవరి 08(రన్ న్యూస్):** ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి పాల్గొనడం




**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 08 ఫిబ్రవరి** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో సుజాతనగర్ పరిధిలోని నాలుగు డివిజన్లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నాయకులు విస్తృతంగా పాల్గొన్నారు. టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, మోత్కూరు ధర్మ రావు, చింతలపూడి రాజశేఖర్, మండే వీర హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, బత్తుల వీరయ్య తదితరులు ప్రచారంలో భాగమయ్యారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులు ప్రజలను కోరారు.

## మార్చి 31కల్లా నక్సలిజం అంతం..

దేశంలో వచ్చే మార్చి 31లోపు నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. మావోయిస్టుల ఏరివేత అంశంపై ఛత్తీస్‌ఘడ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఆదివారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31లోపు నక్సలిజాన్ని పూర్తిగా తుడిచివేస్తామన్నారు. వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో మావోయిస్టుల నిధులను అడ్డుకోవడం, లొంగుబాటు చర్యలు, భద్రతా దళాల ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలు మావోయిస్టుల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించాయన్నారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వ అధికారులు, భద్రతా దళాలతో ఈ సమావేశం జరిగిందని అమిత్ షా వెల్లడించారు. కొన్నేళ్లుగా నక్సల్స్ కార్యకలాపాలు బలహీనంగా మారాయన్నారు. ఈ సమావేశానికి చత్తీస్‌ఘడ్ సీఎం విష్ణు దేవ్ సాయి, డీసీఎం విజయ్ శర్మ, కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోలు ఎక్కువగా ఉంటారు. ఈ ప్రాంతం మహారాష్ట్ర, ఏపీ, తెలంగాణ, ఒడిశాలతో సరిహద్దు పంచుకుంటుంది. ఇటీవల ఛత్తీస్‌ఘడ్ పోలీసులు వెల్లడించిన డాటా ప్రకారం.. ఈ ప్రాంతంలో 2024 నుంచి 500 మందికిపైగా నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. వీరిలో మావో అగ్రనేత నంబాల కేశవరావు కూడా ఉన్నారు. ఈ రెండేళ్ల కాలంలో 1,900 మందికిపైగా నక్సలైట్లు అరెస్టయ్యారు. 2,500 మందికిపైగా లొంగిపోయారు.

## మలేసియాలో త్వరలో యూపీఐ సేవలు.. భారతీయులకు మేలు..

ఇండియాలో దూసుకుపోతున్న యూపీఐ సేవలు త్వరలో మలేసియాలో కూడా అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ.. మలేసియా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం మలేసియాలో మోదీ పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. మలేసియాలో కూడా త్వరలోనే యూపీఐ సేవల్ని అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. అయితే, ఎప్పటినుంచి అందుబాటులోకి వచ్చేది వెల్లడించలేదు. ఈ సేవలు అక్కడ ఉంటున్న భారతీయులకు మేలు కలిగిస్తాయని మోదీ అన్నారు. మలేసియాలో రాబోయే యూపీఐ సేవలు వీపీఏ (వర్చువల్ పేమెంట్ అడ్రస్), లేదా క్యూఆర్ కోడ్, లేదా మొబైల్ నెంబర్ ద్వారా అందుబాటులోకి వస్తాయి. బ్యాంక్ అకౌంట్లతో పని లేకుండా ఈ సేవల్ని వినియోగించుకోవచ్చు. టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ద్వారా ఈ సేవలకు భద్రత ఉంటుంది.